ఆంధ్రయూనివర్శిటీలో పాలగు ్మపద్మరాజు రచనలపై పి హెచ్.డి. చేస్తున్న శ్రీ ఎస్. లయ్య పరిశోధనలో బయటపడ్డకొన్ని విషయాలు, ఈ కథకి సంబంధించినవి:-

ఇది పాలగుమ్మి పద్మరాజుగారు రాసిన మొట్టమొదటి కథ. రచనాకాలం 1937-38. ప్ర రణ కోసం 'భారతి' మాసపత్రికకు పంపేరు. అక్కడ, ప్ర పరణ కోసం వచ్చే వన్నీ గన్నవరపు సుబ్బరామయ్యగారు చూస్తూ ఉండేవారు ఈ కథలో తటస్థపడిన అక్రమ సంతా ఉదంతం "భారతి" లో ప్రచురణ యోగ్యం కాదని భా చి ఈ కథను త్రిప్పి పంపేశారు. పద్మరాజుగారు ఈకథను తానే ఇంగ్లీషులోకి అనువాదం చేసి, కోలవెన్ను రామ కోటీ ్వరరావుగారి సంపాదకత్వంలో వస్తూవుండే "త్రివేణి" ార్టర్లీ) కి పంపేరు ఆ పత్రిక సంపాదక బాధ్యతల నిర్వహ ంలో సహాయకులుగా ఉండిన బుర్రావెంకట సుబ్రహ్మణ్యం రకి, ఒక అమాయకురాలు పురుషుడి చేతిలో మోసపోవడ ే వృత్తాంతం పట్ల ఆమెను తమ ఇంటి పనికి పెట్టుకున్న మ ్యతరగతి దంపతుల భావాలు, (తీరా ఆపురుషుడు తమ కుమా శే నని తెలిశాక ఆ భావాల్లో మార్పు) నచ్చాయి, ఈకథ ఇ గ్లీషులో త్రివేణిలో అచ్చైంది. కోలవెన్ను రామ కోటీశ్వ రావు గారు సాహిత్యంలో నీతి- అవినీతుల పట్ల మరింత ట్టుబాటు కలవారు. ఆయనకి లేని అభ్యంతరం నాకెందుకో ని సుబ్బరామయ్య గారికి ఉత్తరం రాసేరు. పద్మరాజుగారు ఈకథను అలాగే వుంచి, కొన్ని కథలు పంపుతూ వ ్చరే తప్ప దీన్ని "భారతికి" పంపలేదు. నాటికీ నేటికీ ఈకథ తెలుగులో అముద్రితంగానే ఉండిపోయింది.

శరాగో.

వేసవి సెలవల్లో స్నేహితులతో కుల ాగా ఊళ్ళుతిరుగుతూ కాలక్షేపంచేసి, ఇంకోవారం రోజుల్లో లేజీ తెరుస్తారనగా స్వగ్రామం చేరుకున్నాడు జగన్నాధరావు. త తంద్రులకు జగన్నాధరావు, తల్లిదండ్రులు, పుట్టిపెరిగిన ఆవు అతనికి ఎంతో యిష్టం. తిరిగి కాలేజీకి వెళ్ళముందు ఒక్క రమైనా సరే అక్కడ హాయిగా గడిపిపోదామని వచ్చాడు.

అయితే అతనికి ఓ ఇబ్బంది వచి పడింది. ఇరవై ఏళ్ళ కోడెవయసుగాళ్ళ బుర్రల్లో, సుళ్ళు తిరుగుత లుంగలు చుట్టేసి ఉక్కిరి బిక్కిరి చేసే ఆలోచనల్లో చిక్కుక ోయాడు జగన్నాధరావు. ఓపక్కచూస్తే తన స్నేహితుల్లో చ ామందికి అప్పటికే పెళ్ళయిపోయింది. కొందరికి పిల్లలుకూడా ్టారు. వాళ్ళందరికీ ఖుషీగా గడపడానికి అత్తవారి ఇళ్ళు ఉన్నా . అడుగులకు మడుగులొత్తే, అత్త,మామలు, సరసాలాడడానకి ాామరదళ్ళు, రోజు రోజూ రక రకాల పిండివంటలు- ఇవేవీ తన లేకుండాపోయాయి.

మరోప్రక్క చూసే, తనతండ్రి వచ్చి ్రప్రతి సంబధాన్నీ ఏదోవంకబెట్టి చెడగొట్టేస్తున్నాడు. తనకి ోయే మామగార్లని ఇల్లా ఒకొక్కక్కళ్ళనే పంపించేస్తుంటే, ండబట్టలేక ఓనాడు తండ్రిదగ్గరకు వెళ్ళి యదాలాపంగా అన్ ్టు "నాన్నగారూ! పోనీ ఏదో ఓ ంబంధం ఒప్పేసుకోకూడదా! బాగా డబ్బుగుంటా లనీ ఇల్లా ప్ర సంబంధాన్నీ దాటేస్తున్నారని ఊళ్ళో వాళ్ళు అనుకుంటు " అన్నాడు. "నువ్వు అంటున్నది చాలావరకు నిజమేసుమా" అని ఒప్పుకున్నట్టు ఓ చిరునవ్వు నవ్వి, తల పంకిస్తూ, చుట్ట మరో పీల్పు పీల్చి పొగవదిలేస్తూ "అయినా ఇప్పుడా ందరేమొచ్చిందిరా అబ్బాయ్! నీ చదువు పూర్తి అయాక చూ ్చులే? ఏమంటావ్" అన్నారు వాళ్ళ నాన్న వెంకయ్యగారు

ఏమం ు తను! తన ఆశలన్నీ ఆ చుట్టపొగలాగే గాలిలో కలిసిపోయా పైకిమాత్రం లోపల తొందర తెలియనీయకుండా "అదేమిటి న ్నగారూ! మీకంటే నాకెక్కువతెలుసా?" అని ఊరుకున్నా న తొందర ఆయనకేమి తెలుస్తుందీ అని లోపల అనుకుంటూ.

ఆడ స్పురణకి వస్తేచాలు అతనిలో అలజడి ఆరంభమయేది. ఆ ్ళ ఎదురైతే మనసు మెలికలు తిరిగిపోయ్యేది. రోజుకి అయి సార్లు ముఖం రుద్దేవాడు సబ్బుతో. జాగ్రత్తగా స్నో, పౌడర్ ేవాడు. పంచెకట్టడానికి ఓ అరగంట పట్టేది. కుచ్చెళ్ళు తీరు ్గా సర్ది గదిలో అటూ ఇటూ పచార్లు చేసేవాడు, ఏరకమైన నడ ాగుంటుందో నిర్ణయించడానికి. చొక్కాకాలర్ పైకి ఎత్తేవా కొంత గంభీరత తెచ్చుకోడానికి పెదిమలు మరీ దగ్గరగా ఉం ా, లేక కాస్త దగ్గరగా ఉంచే సరిపోతుందా! ఇది తేల్చుక ానికి అద్దంముందు నుంచుని, కళ్ళు పెదిమలు అటూ ఇటూ ్పుతూ కొంతసేపు ప్రయత్నం చేసేవాడు. ప్రతి అమ్మాయి త అపాదమస్తకం పరీక్షగా చూస్తోందనీ, తన పంచెకట్టు మొదలు న చొక్కారంగుదాకా అన్నీ గమనించేస్తోందనీ అతని నమ్మక

మరి. ంక సుబ్బి ఉంది అది ఎప్పుడూ తనకేసే చూస్తుంటుంది తినేసే ు.

చిన్న ్నప్పటినుంచీ సుబ్బి తనకు తెలుసు. వాళ్ళింట్లోనే పెరిగింది. దానికి ళ్ళూలేరు. దాని తల్లికూడా వాళ్ళింట్లోనే పని పాటలు చేస్తు ి. సుబ్బికి మూడేళ్ళయినా నిండకుండా దాని తల్లి చచ్చిపోయి ఇప్పుడు సుబ్బి వాళ్ళమ్మలాగే, నమ్మకంగా పని జేస్తూ ఇంట్లో ఉండిపోయింది. ఇది వరకెప్పుడూ సుబ్బికి పరకాయించి చూడ ు జగన్నాధరావు. ఇప్పుడేదో మార్పు వచ్చింది. ఇప్పుడు పెద్ద ుయింది. పాతచీర చిరుగుల్లోంచి పొంగి తొంగిచూసే యవ్వనంకేసి ్నార్పకుండా చూస్తున్నాడు జగన్నాధరావు. సుబ్బి కూడా తనకేసి ళ్ళప్పగించి చూస్తోంది. చదువుకున్న అమ్మాయిలలా చిరునవ్వు విసరడంగాని, చిలిపి చేష్టలు చేయడంగాని, గడుసుగా మా ్డడం గాని దానికి తెలియదు. కాని తనను చూస్తున్నప్పుడు ఆ ళ్ళు మెరిసిపోయేవి.

ఒక సా ంకాలం తండ్రి పనిమీద పొరుగూరు వెళ్ళాడు. తల్లి వంటింట్లో పనుల్లో మునిగి ఉంది. ఇంటి వెనక వరండాలో మూలగా ఒక ్తికూర్చుని కుప్పగా పోసిన బియ్యంలోంచి రాళ్ళు ఏరుతో ి సుబ్బి. ఇంట్లో ఆపక్కకి సాధారణంగా ఎవ్వరూరారు. జగన్నాధరావు ధైర్యంచేసి ఆమె దగ్గరగా వెళ్ళాడు. ఆమె అతనివేష తలెత్తిచూసి, భయంభయంగా కళ్ళు వాల్చేసింది.


CHANDRA
సుబ్బి
పాలగుమ్మి పద్మరాజు



SAREES
For any fe ival of the year
Sunshine and loonlight Shades
in oriental cre ive designs
Name the var y of your choice
Walk into our Pa ur!
VENKATA AMANA
BANARAS SILK HOUSE
(GADWAL SI OP)
General Bazar Secunderabad.
Ph: 73548


జగన్నాధరావు చొరవచేసి, రవికె తొడగని భుజాన్ని స్పృశిం చాడు. ఇద్దరి శరీరాల్లోనూ వేడిరక్తం ప కళ్ళు త్రొక్కింది. ఇంతట్లో ఏదో చప్పుడైనట్టు అనిపించి తొంగి గా బయటికి వచ్చే శాడు. అక్కడ ఎవరూ లేరు. కొండంత ధైర తో తిరిగి లోపలికి వెళ్ళాడు జగన్నాధరావు.

ఇంక సుబ్బికి- ఎవరూ అంత మృ గా ఆప్యాయంగా తన బుజాన్ని నిమరలేదు;—ఎంతో హాయిగా నిపించింది... జగన్నాధరావు కౌగిలిలో లొంగిపోయింది.

తర్వాత సెలవలు అయిపోయాయి. జ న్నాధరావు కాలేజీ చదువుకు వెళ్ళిపోయాడు.

భవిష్యత్‌ని గురించి ఆలోచించేంత తెలివి సుబ్బికిలేదు: దానికి తెలిసిందల్లా రెండే రెండు విషయాలు. నెల తప్పాననే రహస్యం వీలైనంతవరకు దాచి పెట్టడం, టిపనులు మాత్రం అనుమానం రాకుండా యధావిధిగా చేసుకోడం కాని తన పరిస్థితి క్రమేణా జగన్నాధరావు తల్లి రత్తమ్మగారికి యవచ్చింది.

ఒకరోజు రత్తమ్మగారు సుబ్బిని దగ్గ రా కూచోబెట్టుకుని బుజ్జగిస్తూ "పిచ్చిపిల్లా! ఆవెధవ ఎవడో చె వే! చెపులుపట్టుకు లాక్కొచ్చి నీ మెళ్ళో పుస్తెకట్టిస్తాం" అని గి చూశారు.

సమాధానంగా సుబ్బి ఏడుపు మొ ట్టింది. అప్పటికి సుబ్బికి ఇంకో విషయం అవగాహనలోకి వచ్చి ది. ఎవరు ఏమి అడిగినా సమాధానం చెప్పకుండా ఘోరున ఏడ కం ఒకటే మార్గమని. ఈ వార్త పొగ్రక్కమ్ముకున్నట్టు బయటి పొక్కడం మొదలైంది. ఈ సందర్భంగా జగన్నాధరావు పేర మాత్రం ఎక్కడా వినిపించలేదు. అతను ఉన్నదల్లా ఒక్క రోజులు. అతను సెలవలకి ఇంటికి వచ్చినట్టే గుర్తు లేదు చాలావ దికి.

సుబ్బి ఏడుపు, దాని పరిస్థితి చూసి త్తమ్మగారి గుండె కరిగిపోయింది. భయపడవద్దని, దాన్ని ఓదార గా, భర్త దగ్గరకు వెళ్ళి ఈవిషయం ఆయన చెవిలోవేసింది. వెం య్యగారు కంగారు పడిపోయాడు.

"వెధవముండని బయటికి పంపించేసె ని అరిచాడు.

"ఏమండీ! అది అమాయకురాలు. అభం తెలియని వెర్రిముండ! ఇప్పుడు దాన్ని బయటికి గెంటేస్తే మైపోతుందండీ? ఎవడో దాని యే వెధవదాన్ని మోసంచేస్తే, ఆడొక్క స్త్రీ ఇదంతా భరి పిచ్చిముండ!" అంది రత్తమ్మగారు భర్తని బ్రతిమాలుతు సుబ్బిని చిన్నప్పటినుంచీ పెంచిన మమకారం ఆవిడది. ఇల్లా విషయాలతో రాజీపడేతత్వంకాదు వెంకయ్యగారిది. ఆయన గ్గా మంచంమీదకూచున్న వాడల్లా లేచి.

"బయ గెంటేయ్! ఇల్లాంటి వెధవపని చేస్తే ఇంట్లో ఎల్లా ఉండనిస్తె నుకుంది? ఆబుద్ధి ముందే ఉండాలి." అన్నాడు గొంతుక హె గా.

తిరిగి అదేమాట ఆయన అనడంతో రత్తమ్మగారికి మగజాతిమీద ఆసహ్యం అంతా బయటికి వచ్చేసింది. ఆమె కళ్ళు ఎర్రబడ్డా కంఠం ఖంగ్‌మంది.

"మొగ కేమి తెలుస్తాయండీ ఆడదాని కష్టాలు? దీన్ని చెడిపిన వెధవ తం, తలెత్తుకుని నలుగురిలో రాజాలా తిరగొచ్చు? ఇది మాత్రం క్క-మొక్కూలేకుండా రోడ్‌మీద పడి ముష్టెత్తుకోవాలి! అదే మీ మగధర్మం. ఇదిగో చూడండి! నేను చెపుతున్నాను. నేను మాత్రం నానోటితో దాన్ని బయటకు పొమ్మనను. లనుకుంటే మీ చేతులతో మీరే బయటికి గెంటెయ్యండి" అంది ఖచ్చితంగా. ఆమె ధోరణిచూసి వెంకయ్యగారు కా స్త తగ్గి

"అయి ఇప్పుడేమి చెయ్యగలం? తనంతటానే కొని తెచ్చుకుంది క " అన్నారు కొంత సామరస్య ధోరణిలో. రత్తమ్మగారు దుకున్నారు "అవును- పొరపాటే జరిగింది. ఇప్పుడు దాన్ని నింట్లో ఉండనిస్తే ఏం కొంపమునుగుతుంది? అది మనబంధ దు. అందుచేత ఇరుగూపొరుగూ మనల్ని తప్పుబట్టుకోరు. పైగా మన ఔదార్యానికి మెచ్చుకోవచ్చుకూడా. అది పుట్టినప్పటినుం ఈ యింట్లోనే పెరిగింది. ఇకముందుకూడా ఇక్కడే వుం ది." అని ఢంకా బజాయించి చెప్పేశారు రత్తమ్మగారు.

వెంకయ్య గారు సమాధానం చెప్పలేదు. మాట్లాడకుండా బయటికి వెళ్ళి యారు. ఇల్లా తయారైన పరిస్థితికి లోపల చిరాకుపడుతూ తన మౌనాన్ని అంగీకారంగానే స్థిరపరచేశారు రత్తమ్మగారు.

సుబ్బి అ డే ఉండిపోయింది. ఒక పక్క రత్తమ్మగారి ఆపేక్ష ఆమెపట్ల ఎక్కువైంది. మరోప్రక్క వెంకయ్యగారికి చిరాకు ఎక్కువై ది. చిన్నచిన్న విషయాలకి, చీటికి మాటికి ఆయనకు కోపం చ్చేసోంది. ఇది చూసి రత్తమ్మగారి పట్టుదల మరీ ఎక్కువై, సుబ్బిమీద ఈగైనా వాలకుండా చూస్తోంది. ఇంచుమించు ట్టింటికి పురిటికివచ్చిన కూతురులా చూడడం మొదలెట్టింది సు

సుమారు రైయేళ్ళ క్రితం మొదటిసారి, జగన్నాధరావుని కడుపుతో వున్న రోజులు జ్ఞాపకం వచ్చాయి ఆవిడకి. ప్రతి స్త్రీకి అది ఒక ర్యమైన అనుభవం ఏవేవో ఆవిఇవి తినాలని ఒకటే కోరిక- నోట్లో పెట్టుకునేసరికి ఒకటే రుచించక పోవడం- ఒక్కొ సారి ఏదో చెప్పలేని భయం, నిరాశా, మరొకసారి మనస్సులో దేహంలో చెప్పలేని ప్రశాంతత. ఎంతటి కజ్జా కోరు- గర స్త్రీ అయినాసరే గర్భిణిగా ఉన్నప్పుడు

## మా నూత[న] ప్రచుర[ణ]లు

* రాగహేల (మనో వైజ్ఞానిక నవల) (ఆదివారం సీరియల్) వాసిరెడ్డి సీత[ాదే]వి...25-00
* కెప్టెన్ కథ (యువ సీరియల్) [న]ల ——సీతాదేవి.........22-00
* పుణ్యభూమి కళ్ళుతెరు (పున[ర్ము]ద్రణ) నవల ——సీతాదేవి.........30-00
* అతడు అడవిని జయించా[డు] డా. కేశవరెడ్డి (ఆంధ్ర సచిత్రవార పత్రిక సీరియల్).......13-00
* పంజరం (మైరెక్కు నవల) ——పి. శ్రీరామచంద్రమూర్తి.......10-00
* అన్నీ అడ్డంకులే (సినిమా తయారీ బాధ వ్యంగ్య[ం]) ——రావికొండలరావు.........10-00
* మల్లాది రామకృష్ణ శాస్త్రి కథ[లు] 25-00

## వైజ్ఞానిక ప్రచుర[ణ]లు

* నరావతారం (పునర్ముద్రణ) (మానవుని పుట్టు పూర్వోత్తరాలు) ——నండూరి రామమోహనరావు.....25-00
* తారాపథం (ఖగోళశాస్త్రాధ్యయన సహాయక [గ్ర]ంథము) ——కొండముది హనుమంతరావు.....20-00
* అద్భుత ప్రపంచం (అతీంద్రియ శక్తులపై పరిశోధన) ——బి.వి. పట్టాభిరామ్.........15-00

అడ్వాన్సు లేనిదే పుస్తకాలు పంపడం సా[ధ్య]ంకాదు! అడ్వాన్సు పంపేటప్పుడు M.O. కూపను[లో] మీకు కావలసిన పుస్తకాలు, మీ చిరునామ[ా] వివరంగా వ్రాయగలరు.

PRAGATHI • daVID

నవోదయ పబ్లిషర్స
నవోదయ
విజయవాడ-2
గుంటూరు-2


మా[త్రం, ... నిట్టూర్పులతో అపురూపంగా కన్పిస్తుంది. అప్పుడు వా... చూసే మగవాళ్ళ చూపుల్లోకూడా ఏదో మార్దవం వ్యక్తమౌతు... గర్భిణి స్త్రీ తనకి తెలియకుండానే ఇంట్లో అందరి కంటే, తానే ప్రత్యేకత కలిగిన వ్యక్తిలా సంచరిస్తుంది.

సుబ్బి... అడగకపోయినా, దానికి ఇష్టమున్నా లేక పోయినా సరే, ... కాల పిండివంటలు చేసి పెట్టేవారు. రత్తమ్మ గారు సుబ్బికి ...విధాలా అండగా ఉండి తృప్తిపొందేవారు.

నెల ...తగానే పండులాంటి కొడుకును కంది సుబ్బి. ఆనందంతో ...మ్మగారి మనసు నిండిపోయింది. ఇరవై ఏళ్ళ తర్వాత ఆ ... చంటిబిడ్డ కంఠం విప్పింది, ఈ ప్రపంచలోకి తనరాకను తె... చేస్తూ, ఆ బిడ్డని చేతుల్లోకి తీసుకుని ముద్దు లాడాలని మ... ఉవ్విళ్ళూరేవి. కాని ఆపని చేయలేకపోయేది.

ఈ ... పండులాంటి కొడుకుకు తండ్రి ఎవడో ఇప్పుడైనా చెప్పమని ఎ... ... రత్తమ్మగారు అడిగేరు. కాని వెనకటి సూత్రమే ప... అడిగినప్పుడల్లా ఏడుపు మొదలెట్టేది సుబ్బి.

ఒకరి... వెంకయ్యగారు భార్యని పక్కకి పిలిచి 'అయిందేదో ... పోయింది. ఇప్పుడింకదాన్ని బయటికి పంపిం చేస్తే మంచిదే... అన్నారు.

'అయి...దో అయిపోయింది కాబట్టే దాన్ని ఇప్పుడు ఎక్కడికీ పం...క్కరలేదు. మనయింట్లో బిడ్డని ఎల్లాగాకంది. ఇప్పుడు పం... దేనికి? ఇక్కడ ఉంటే ఇల్లాంటి పొరపాటు తిరిగిచెయ్యదు ...ని తీర్పుచెప్పేశారు రత్తమ్మగారు.

ఆ యి...నే వెనకవరండాలో ఓ మూలగా, ఓ గుడ్డ ఉయ్యాల్లో ...తా కాకుల జోలపాట, రాత్రంగా ఎలకల గస్తీ- వీటిమ... పెరుగుతూ వచ్చాడు సుబ్బికొడుకు, పరిసరాలతో తనకేమీ ప్రమే... లేనట్టు. ఏడిచేవాడే కాదు ఆకలైనప్పుడు తప్ప.

మరు... వేసవి సెలవలకి స్వగ్రామం తిరిగివచ్చాడు జగన్నాథరావు... ...క వరండాలో మూడునెలల పసివాణ్ణి చూసి ఆశ్చర్యపోయ... తల్లి దగ్గరకు వెళ్ళి 'అమ్మా ఈ చంటి పిల్లాడు ఎవడే' అని ...డు.

'మన ... కొడుకురా !' అంది ఆవిడ.


జీవితం... మొదటిసారిగా అతనికి తెలిసొచ్చింది. స్త్రీలు ఒక అనుభవాని... ప్రతిఫలంగా పిల్లల్ని కంటారని.

బంగా... ...పలు తరుగుతూ తల్లి చెప్పుకుపోతోంది. 'పాపం అది అమాయకు...రా! ఏ వెధవో పుణ్యంకట్టుకుని, వాడిదోవన వాడుపోయాడు. ...వడే అంటే ఇది చెప్పదు. ఇంట్లోంచి తరిమేయమని మీ ...న్న ఒకటేగోల, నేను అడ్డుపడ్డాను. ఈ పండు లాంటి వెధవని ...'.

తల్లి ఇం... చెపుతూనే ఉంది. ఈ మగవాళ్ళకి దయాదక్షి ణ్యాలు ఉండవని... వాళ్ళది రాతిగుండె అని, కష్టంలో ఉన్న ఆడదానిమీద ...ం సానుభూతి అయినా చూపించరని.......

జగన్నాథరావుకి... కేమీ వినిపించటంలేదు. అతనికి అర్థమైనదల్లా సుబ్బి తల్లి అం...ని.

ఆ రోజే ...యంకాలం మునిమాపువేళ, రత్తమ్మగారు బిందె చంకన పెట్టుకు... వెనకవరండాదాటి దొడ్లో నూతి దగ్గరకు వెడుతోంది. క... దూరంలో రెండు మూర్తులు కనిపించాయి.




వచ్చే ఏడుపును అపుకుంటోంది ఒకగొంతు.

"ఏడవకు! ఇదిగో ఈ రూపాయితీ కుని వాడికి ఏదైనా కొనిపెట్టు. ఎందుకు ఏడుస్తావ్ ? వాడు నా బిడ్డే అని నాకు తెలుసు. నేన ..


తన కు జగన్నాధరావు గొంతును ఇట్టే పోల్చుకుంది. చంకలో ఉం జారి చప్టామీద పడింది. ఆ చప్పుడికి ఇద్దరూ విడిపోయి క సమయ్యారు.

ఎంత జరిగింది ! ఇల్లా ఉండవచ్చునని ఎప్పుడూ ఊహించలే తన కొడుకు ! తన ముద్దులకొడుకు ! ఇల్లాంటి ఘోరమైన ఎల్లా చేయగలడు ? ఇదంతా ఆ ముండపని. అమ్మమ్మా రిబాగులదానిలా నటించి ఎంత మోసం చేసింది ! ఈ సుబ్బి తనంగనాచి ! దీన్ని ఇంట్లోపెట్టుకుని పాముకు పాలుపోసి బినట్లు పెంచింది. తగిన శాస్తిచేసింది తనకి. ఈ తక్కువ ం వాళ్ళకి వేరే బుద్ధులు ఎల్లా వస్తాయ్ ! వీళ్ళకి విశ్వాసం ఎక దిది ? అభం శుభం తెలియని తనకొడుకుని వల్లో వేసుకుని వా పాడుచేసింది.

పర కుంటూ వెళ్ళి భర్తగది తలుపులు గభాలున తోసి లోపలికి పో కుప్పకూలిపోయి ఏడుస్తూ "ఇంకేం ఉందండీ ! అంతా అయి యిందండీ ! ఈ ముండ మనకొంప ముంచింది" అని ఏడువ కుండానే విషయం అంతా చెప్పింది భర్తతో.

వెంక య్యగారి తల దిమ్మెక్కిపోయింది. కాని వెంటనే తేరుకుని కొ ని, సుబ్బిని పిలిపించారు. ఎంతసేపైనా, ఏమడిగినా వాళ్ళిద్దరిచేతా మీ చెప్పించలేకపోయారు ఆయన. తర్వాత మెల్లిగా కొడుకును ఎ తీసుకువెళ్ళి, నీకొచ్చిన భయమేమీ లేదని బుజ్జగిస్తూ, కొంత పటికి అసలు సమాచారం రాబట్టారు.

ర గారు తలపట్టుకు కూర్చున్నారు. ఆవిడలోపల



అగ్నిజ్వాలలు లేచిపోతున్నాయి. కష్టంలో ఉన్నప్పుడు ఈముండని కడుపులోపెట్టుకుని కాపాడింది. విశ్వాసఘాతకురాలు తనకొడుకు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ఇంత నాటకం ఆడింది.

"ఇంట్లోంచి ఫో! నీ ముఖం నా కెప్పుడూ చూపించకు" అని అరిచింది.

కాని వెంకయ్యగారి ధోరణి వేరేగా వుంది. ఆయన దృష్టిలో సుబ్బి మోసకత్తెకాదు, అసలైన వెర్రిముండ. తెలివే ఉంటే, కాస్తగడుసుతనమే ఉంటే ఇల్లాంటి ఊబిలో ఇరుక్కుంటుందా?

"ఏదో పిచ్చిముండ. ప్రస్తుతానికి ఇంట్లో ఉండనిద్దాం. మెల్లిగా ఆలోచిద్దాం ఏం చెయ్యాలో! అన్నారు జంకుతూ వెంకయ్యగారు. తన కొడుకే ఈ పని చేశాడని తెలిసొచ్చాక, ఆయనకు నైతికంగా ఒక బాధ్యత ఏర్పడినట్టు అనిపించింది. నిస్సహాయంగా, దీనస్థితిలో సుబ్బిని బయటకు పంపించి వేయడం ఆయనకు న్యాయంగా తోచలేదు. తనకొడుకు వయస్సులో తను చేసిన ఇల్లాంటిపనులే ఆయనకు జ్ఞాపకం వచ్చాయి. ఎటొచ్చీ అదృష్టవశాత్తూ ఇల్లాంటి ఇబ్బందిలో ఇరుక్కోలేదు. ఉప్పెనలా వచ్చి చుట్టుముట్టేసే గాఢమైన వాంఛలో రెండు యువశరీరాలు చిక్కుకున్నప్పుడు ఆక్షణంలో ముందు వెనకల ఆలోచనలకి చోటెక్కడుంది? తన కొడుకూ, సుబ్బి ఇద్దరూ మానవమాత్రులే! ఉడుకురక్తం పిలుపుకి చేతులుచాచే కోరికలో ఇద్దరూ చిక్కుకున్నారు. ఇల్లాంటి సందర్భాల్లో ఎవరినీ తప్పుపట్టడం అవివేకం. ఆయన ఆలోచనల్ని చీల్చుకుంటూ రత్తమ్మగారి కంఠం వినిపించింది.

"వీల్లేదు-ఒక్క క్షణమైనా ఈ ఇంట్లో అది ఉండడానికి వీల్లేదు-ఇంత జరిగాక"

"కొంచెం ఆలోచించు. అది తెలీతక్కువగానే ప్రవర్తించింది. ఈరాత్రికి ఉండనిద్దాం. ప్రొద్దుటేలేచి వెళ్ళిపోతోంది, ఎక్కడికైనా. ఈఅర్ధరాత్రి చీకట్లో చలిలో ఎక్కడికి పోతుంది?" అన్నారు వెంకయ్యగారు.

రత్తమ్మగారి ఆగ్రహం తారస్థాయి చేరుకుంది.

"మీకు కావలిస్తే దానికి వేరే మేడకట్టించి ఇవ్వండి, అది, నేనూ ఒకే ఇంట్లో ఒక్కక్షణమైనా ఉండడానికి వీల్లేదు అదైనా ఉండాలి, నేనైనా, ఉండాలి, ఈ యింట్లో! అయినా నా మాట ఎవరు విన్నారు గనక ఈ ఇంట్లో! తండ్రి కొడుకులు, నాకు వ్యతిరేకం అయితే ఇంతకంటే ఏమి జరుగుతుందినాకు" ఆవిడ కంఠం వణికిపోతోంది. మనిషి, ఊగిపోతోంది ఆవేశంతో.

వెంకయ్యగారు ఓడిపోయారు. ఈ విషయంగా ఇంట్లో సంక్షోభం బయలుదేరడం ఆయనకు ఇష్టంలేదు. చివరకు అన్నారు ఆయన.

"సుబ్బి! మీ అమ్మమ్మగారి ఊరువెళ్ళు. ఇదిగో ఇరవై రూపాయలు."

"ఇంకా డబ్బుకూడానా! ఇంత మట్టుకు ఖర్చుపెట్టింది చాలు" అంటూ ఆ రెండు పదిరూపాయలనోట్లు ఊడలాక్కుంది. రత్తమ్మగారు.

ఆ అర్ధరాత్రి చీకట్లో, చలిలో చాలీ చాలని బట్టబిడ్డకు కప్పి సుబ్బి ఇంట్లోంచి వెళ్ళిపోయింది.

వెంకయ్యగారికి ఆ రాత్రి నిద్రపట్టలేదు. నిస్సహాయంగా వెళ్ళిపోయిన సుబ్బిని, ఆ చంటివెధవని గురించి ఆలోచిస్తుంటే రాత్రి గడిచిపోయింది. తెల్లవారగానే లేచి సుబ్బి ఎక్కడికి పోయిందో వాకబుచేసి, పక్క వూళ్ళో వెదికిపట్టుకుని, దాని చేతుల్లో ఇరవై రూపాయలు కాదు, జేబులో ఉన్నదంతా పెట్టారు. సుబ్బి ఏడుపు మొదలెట్టింది. ఏమీ బాధపడవద్దని— వాళ్ళిద్దరి భవిష్యత్ తాను చూస్తానని, కొంతకాలం అయాక కాస్త అమ్మగారి కోపం తగ్గాక, తిరిగి ఇంటికి వచ్చే ఏర్పాటుచేస్తానని, ఓదార్చి సుబ్బికి కాస్త మనస్థిమ్మితం కలగజేసి వెంకయ్యగారు తిరిగి వచ్చారు.

❋


శుభాకాంక్షలతో! ఫోన్: 62751

విజయ కాటేజ్

3-4-682/5 నారాయణగూడ చౌరస్తా
హైదరాబాద్- 500 029.

దేశీయ మిఠాయిలకి, పాలతో చేసే మిఠాయిలకి,
స్వచ్ఛమైన నెయ్యి, కమ్మని మిఠాయిలు లభించే చోటు.

మీరిచ్చే ఆర్డర్లను ప్రత్యేకంగా స్వీకరిస్తాం